రేపు విశ్వ తెలుగు - వెలుగు
పురస్కారాల ప్రదానం

ఖైరతాబాద్, ఏప్రిల్ 20 : అంతర్జాతీయ సాంస్కృతిక, సారస్వత సంఘం (ఇట్కలా) ఆధ్వర్యంలో ఈ నెల 22న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలుగు– వెలుగు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు, సంస్కృతి రత్న డాక్టర్ కె. ధర్మారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కళాకారులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ఈ పురస్కారాలను అందజేస్తామన్నారు. కార్యక్రమానికి శాసనమండలి సభాపతి గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

ఎస్.ఆర్.నగర్ ఏసీపీగా బాలగంగిరెడ్డి

వెంగళరావునగర్, ఏప్రిల్ 20 : ఎస్ఆర్‌నగర్ ఏసీపీగా ఏసీ బాలగంగిరెడ్డి నియమితులయ్యారు. ఇప్పటివరకు సౌత్ జోన్ స్పెషల్ బ్రాంచ్‌లో ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో బాలగంగిరెడ్డి చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ గా, సుల్తాన్ బజార్ ఏసీపీ గా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటివరకు ఇక్కడ ఏసీపీగా పనిచేసిన వెంకటరమణ సిటీ సెక్యూరిటీ వింగ్‌కు అదనపు ఎస్పీగా పదోన్నతిపై బదిలీ కాగా..ఆయన స్థానంలో నియమితులైన సీసీఎస్‌లో పని చేసే కిరణ్ కుమార్ ఎస్.ఆర్.నగర్ ఏసీపీగా నియమితులై..శనివారం కార్యాలయానికి వచ్చి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టకుండానే నిమిషాల వ్యవధిలో వెనుతిరిగారు. దీంతో బాలగంగిరెడ్డి ఎస్.ఆర్.నగర్ ఏసీపీగా ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.నగర్ నూతన ఏసీపీ బాలగంగిరెడ్డికి పోలీసు సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

నేటి నుంచి ఉచితంగా సమ్మర్ క్యాంప్

జూబ్లీహిల్స్,ఏప్రిల్ 20: బ్రహ్మ కుమారిస్ శ్రీనగర్ కాలనీ బ్రాంచ్ ఆధ్వర్యంలో నేటి నుంచి 23 వరకు 8 నుంచి 14 ఏండ్ల లోపు పిల్లలకు 'రిలాక్స్ కిడ్స్' ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి బ్రహ్మకుమారి బిందు తెలిపారు. యూసుఫ్‌గూడ గ్రీన్ బావర్చి ప్రాంతంలో ఉన్న ఆశ్రమంలో ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు చిన్నారులకు మెడిటేషన్, మెదడుకు పదును పెట్టే గేమ్స్, సందేశాత్మక స్టోరీస్, యోగా, హెల్త్ టిప్స్ తదితర అంశాలపై ఉచిత శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల కోసం 8790407771, 9395152404 ఫోన్ నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని నందినగర్ బస్టాండ్‌లో వెలిసిన ఆక్రమణలు

అడ్డా పట్టేయ్..డబ్బులు కొట్టేయ్..

అడ్డాకు ఓ రేటు.. డబ్బాకు మరో రేటు.. తాత్కాలిక షెడ్డు వేసుకుంటే మరోరేటు.. పర్మినెంట్ షెడ్డు వేసుకుంటే మరోరకమైన రుసుం. నగరం నడిబొడ్డున ఉండే బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని నందినగర్‌లో ఖరీదైన ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న దందా ఇది. ఖరీదైన ప్రభుత్వ స్థలంలో యథేచ్ఛగా ఆక్రమణలు వెలుస్తుంటే.. జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులతో పాటు కొత్తగా హైడ్రా అధికారులు కూడా మౌనం వహిస్తుండడం విశేషం.

- **అక్రమణలకు అడ్డాగా నందినగర్ గడ్డ**
- **ప్రభుత్వ స్థలంలో యథేచ్ఛగా అద్దె వసూలు**
- **మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు**

బంజారాహిల్స్,ఏప్రిల్ 20: వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట మండలం పరిధిలోని సర్వేనంబర్ 403లోకి వచ్చే బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని నందినగర్ గ్రౌండ్స్‌లో సుమారు ఎకరన్నర ఖాళీగా ప్రభుత్వ స్థలం ఉంది. విశాలమైన ఈ ఖాళీ స్థలాన్ని గతంలో నందినగర్ బస్టాండ్‌గా వ్యవహరించేవారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆర్టీసీ బస్సులు నందినగర్ బస్టాండ్‌కు వచ్చేవి. నందినగర్, ఇబ్రహీంనగర్,నూర్‌నగర్, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వేలాదిమంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారు. అయితే ఏడాదిన్నర క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు ప్రారంభమయ్యాయి. నందినగర్ బస్టాండ్‌లో అడుగడుగునా డబ్బాలు ఏర్పాటు చేయిస్తున్న కొంతమంది నేతలు డబ్బులు దండుకుంటున్నారు. వీటికి తోడు కొన్ని తాత్కాలిక షెడ్లు వెలిశాయి. ఒకవైపు ఇసుక, ఇటుక దందాలు, మరోవైపు హోటల్స్, టీ స్టాళ్లు, పండ్ల దుకాణాలు ఏర్పాటు చేయించిన స్థానిక లీడర్లు నెలవారీగా అద్దెలు వసూలు చేస్తున్నారు. అడుగడుగునా అడ్డాలు ఏర్పాటు చేయడంతో ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సు మాట అటుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో ఆటోలు కూడా తిరగలేని పరిస్థితి తలెత్తిందని స్థానికులు వాపోతున్నారు. నందినగర్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసే వారంతపు సంత రోజున కనీసం నడిచేందుకు కూడా అవకాశం ఉండదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఏర్పాటైన ఆక్రమణలకు అడ్డదారిలో కరెంట్ కనెక్షన్లు ఇస్తున్నా పట్టించుకుంటున్న నాథుడే లేడని, స్థానిక రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని నందినగర్ వాసులు ఆరోపిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నందినగర్ బస్టాండ్‌లో ఆక్రమణలను తొలగించి ఆర్టీసీ బస్సుల రాకపోకలు పునరుద్ధరించాలని కోరుతున్నారు.

చార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర కీలకం

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కిషన్‌రెడ్డి

ఖైరతాబాద్, ఏప్రిల్ 20 : దేశాభివృద్ధిలో చార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర ఎంతో కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖైరతాబాద్ ఆనంద్‌నగర్‌కాలనీలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఇండియా చాప్టర్ 3 కార్యాలయం నూతన భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేసి మాట్లాడారు. దేశ వ్యాపార రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా అంకితభావంతో పని చేయాలని, భవిష్యత్‌లో ప్రస్తుతం ఉన్న 75వేల మంది నుంచి 1.50లక్షల మంది కంపెనీ సెక్రటరీలను తయారు చేసే విధంగా ఐసీఎస్ఐ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఎస్ఐ అధ్యక్షులు ధనుంజయ శుక్ల, ఉపాధ్యక్షుడు పవన్ జీ చందక్, మనీష్‌గుప్తా, నరసింహన్, ఎన్‌బీసీసీ ఇండియా లిమిటెడ్ ప్రతినిధి ఎన్. జనార్దన్, మధుసూదన్, మంజిత్ బుచ్చా తదితరులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి

మణికొండ ల్యాంకోహిల్స్ సమీపంలోని ఏఎస్‌బీఎల్ అపార్ట్మెంట్ వాసులతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మణికొండ, ఏప్రిల్ 20 : 'గుడ్ మార్నింగ్ మణికొండ' పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఆదివారం ల్యాంకో హిల్స్ పరిధిలోని ఏ.ఎస్.బి.ఎల్ లేక్ సైడ్ టవర్ అపార్ట్మెంట్‌ను సందర్శించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇరుకు రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని అపార్ట్మెంట్ వాసులు వాపోయారు. పరిష్కార మార్గంగా ల్యాంకో హిల్స్ నుంచి సాయికృప లేఔట్ ప్రకారం హైటెన్షన్ వైర్ల కింద పద్మనాభ స్వామి ఆలయం వెళ్లడానికి అనువుగా ఏర్పాటు చేసిన పాత రహదారి మార్గ సూచికలు ఉన్నా.. ఫెన్సింగ్ వేసి రహదారి మూసివేశారు. ఆ ఫెన్సింగ్ తొలగించి ప్రజల సౌకర్యార్థం రహదారి కొనసాగించాలని కోరారు. రహదారి వీధి దీపాలు లేనందున నిర్మానుష్యంగా ఉన్న స్థలంలో మద్యం సేవించి అల్లరి చేస్తున్నారని పేర్కొన్నారు. కావున పోలీసు పెట్రోలింగ్ చేపట్టేలా చొరవ చూపాలని కోరారు. అపార్ట్మెంట్ వెనుక ఉన్న ఖాజాగూడ సరస్సు కొద్ది కొద్దిగా కబ్జాకు గురవుతున్నదనీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కృష్ణ, శ్రీధర్ నాయుడు, ప్రశాంత్, శ్రీధర్, జైరామ్, నరేష్, కోటి రెడ్డి, సురేష్, శ్రీకాంత్, శివ, రాణా, శ్రీనాథ్ రెడ్డి, సిద్దేశ్వర్, రవీందర్, బాలు, రఘు ఉయ్యాల, రమణ రెడ్డి, కృష్ణ, ఆశ, శాంత, విశ్వజిత్, సచిన్ లతో పాటు బి ఆర్ ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

కామర్స్ విద్యార్థులకు
నైపుణ్యాభివృద్ధి శిక్షణ

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ముఖ్రం

ఖైరతాబాద్, ఏప్రిల్ 20 : కామర్స్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఫ్రెషర్స్ ప్లాట్‌ఫామ్ గ్లోబల్ సంస్థ సీఈవో సయ్యద్ ముఖ్రం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫైనాన్స్ రంగంలో రాణించాలన్న ఉద్దేశంతో కామర్స్ విద్యను అభ్యసిస్తున్నా..సరైన శిక్షణ లేక అనేక మంది అవకాశాలను అందిపుచ్చుకోవడం లేదన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేక ఫైనాన్స్ కోర్సులను అందుబాటులోకి తెచ్చామని, నామమాత్రపు ఫీజుతో శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ వెబ్ సైట్‌లో సంప్రదించాలన్నారు.

మణికొండ కురుమ సంఘం అధ్యక్షుడిగా చిలుకూరు బీరప్ప

నూతన అధ్యక్షుడు చిలుకూరు బీరప్పకు నియామక పత్రాన్ని అందజేస్తున్న కుల సంఘ పెద్దలు

మణికొండ, ఏప్రిల్ 20 : మణికొండ మున్సిపాలిటీ కురుమ సంఘం నూతన అధ్యక్షుడిగా చిలుకూరు బీరప్ప కురుమ ను ఆదివారం జరిగిన ఎన్నికలలో కుల సంఘ పెద్దలు ఎన్నుకున్నారు. మణికొండ మల్లన్న, బీరప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో కురుమ సంఘ చైర్మన్ జైహింద్ రావు, మండల కురుమ సంఘం అధ్యక్షుడు యాదయ్యల సమక్షంలో ఎన్నికలను నిర్వహించగా అధ్యక్ష పదవికి బాబు కురుమ, శంకర్ కురుమ, బీరప్ప కురుమ ముగ్గురు పోటీపడ్డారు. ముగ్గురు పేర్లను లాటరీ పద్ధతిలో తీయగా చిలుకూరు బీరప్ప కురుమ పేరు రావడంతో ఆయనను నూతన అధ్యక్షుడిగా కుల సంఘం ప్రతినిధులు నియమిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఎన్నికల పర్యవేక్షకులు పూర్తి స్థాయి కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. కురుమ సంఘం కమిటీ అధ్యక్షులుగా చిలుకూరు బీరప్ప కురుమ, ప్రధాన కార్యదర్శిగా ఈ. వెంకటేశ్ కురుమ, కోశాధికారిగా ఎన్. గణేష్ , సభ్యులుగా లక్ష్మయ్య , శంకర్, ఆంజనేయులు , రమేష్ , అజ య్ , జె సిద్ధప్ప , రాజు ,లక్ష్మణ్ లను మణికొండ కురుమ సంఘం సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని అదేవిధంగా కమిటీ చైర్మన్ గా జైహింద్ రావు వైస్ చైర్మన్ లుగా బి మల్లేష్ కురుమ, పెద్ద శ్రీరాములు కురుమ, చిన్న శ్రీరాములు కురుమ, ముత్యాలు కురుమ, బాబు కురుమలు కొనసాగుతారని వెల్లడించారు.

వైద్యసేవలు అభినందనీయం

జగద్గిరిగుట్ట : పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్‌లో శంకర్ నాయక్ జ్ఞాపకార్థం ఆయన కుమార్తె డాక్టర్ దివ్యరేఖ ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వివిధ విభాగాల నిపుణులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు జైహింద్, మహేందర్, నర్సింగ్, శేషారెడ్డి, శోభా నాయక్, సౌమ్య, విటల్, అనిల్, ప్రభాకర్, మల్లేశ్, శివకుమార్ పాల్గొన్నారు.



చలో.. వరంగల్: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లేందుకు గాను బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ కార్పొరేటర్ మహేశ్ యాదవ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఛలో వరంగల్‌కు సభ తరలి వెళ్లే అంశాలను చర్చించారు.–ఖైరతాబాద్

శంషాబాద్ పట్టణంలో..మజ్జిగ పంపిణీ

వేసవిలో ప్రజలకు దాహం తీర్చాలనే లక్ష్యంతో సామాజికవేత సిద్ధురెడ్డి శంషాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రానికి శంషాబాద్ పట్టణంతో శంషాబాద్ మండలం షాద్‌నగర్, మహేశ్వరం, కొత్తూరు, నందిగామ తదితర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలకు అందుబాటులో ఉండడంతో ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక మజ్జిగ కేంద్రానికి వచ్చి సేవిస్తున్నట్లు తెలిపారు. – శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 20

జిల్లా కరాటే చాంపియన్‌షిప్‌లో స్వర్ణం

9వ హైదరాబాద్ జిల్లా కరాటే చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం మణికొండలో నిర్వహించారు. ఈ పోటీలలో నార్సింగి గ్రామానికి చెందిన జల్లి హన్విక ముదిరాజ్ గోల్డ్ మెడల్ సాధించి మరోసారి సత్తా చాటుకుంది. గతంలోనూ పూణేలో జరిగిన జాతీయస్థాయి చిన్నారుల కరాటే పోటీలలో హన్విక స్వర్ణ పతకాన్ని సాధించి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నేక్నామ్ పూర్ భాష్యం స్కూల్ తరపున హన్విక కతా, కుంతీ కరాటే పోటీల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించి రికార్డు నిలుపుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జల్లి రాజీవ్‌గాంధీ ముదిరాజ్‌సంతోషం వ్యక్తం చేశారు.– మణికొండ

కంప్యూటర్‌లో నైపుణ్యం
పెంపొందించుకోవాలి

అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 20: యువత ఉచిత శిక్షణ శిబిరాలను ఎంచుకొని తమకు నచ్చిన రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార స్వామి అన్నారు. మే 1 నుంచి 30వ రకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భావన రుషికాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో నిర్వహించనున్న ఉచిత కంప్యూటర్ కోర్సులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ కోర్సులు, టైపింగ్, రైటింగ్, సీ లాంగ్వేజ్ లాంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. యువతకు ఉపయోగపడే ప్రాజెక్టులపై తమ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గొంత్యాల శ్రీనివాస్, సామల యాదయ్య, కొంకటి ఆంజనేయులు, చిరంజీవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల మరణాలకు
ప్రభుత్వం బాధ్యత వహించాలి

ముషీరాబాద్, ఏప్రిల్ 20: రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా జర్నలిస్టులు ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం
కనుల పండుగగా గంగ తెప్పోత్సవం

వేద పండితులు, ఒగ్గు కళాకారుల మంత్రోచ్ఛరణ మధ్య అత్తాపూర్ డివిజన్లోని హైదర్‌గూడ శ్రీ మల్లికార్జున స్వామి అష్టమ కళ్యాణ మహోత్సవాలు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా ముగిశాయి. గణపతి పూజ, స్వామి వారి మహాభిషేకం తో శనివారం మొదలైన ఈ రెండు రోజుల ఉత్సవాలలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. ఒగ్గు కళాకారుల నృత్యాలు, డప్పు వాయిద్యాల మధ్య గంగ తెప్ప, బోనాల ఊరేగింపు కనుల పండుగగా సాగింది. ఆదివారం అంగ రంగ వైభవంగా జరిగిన కళ్యాణ మహోత్సవంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, ప్రణవక్త సమాజం సభ్యులు, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్, కురుమ సంఘం సభ్యులు బండారు నారాయణ, రాష్ట్ర కురుమ సంఘం యువజన సంఘం అధ్యక్షుడు అరుణ్ కుమార్, ప్రణభక్త సమాజం సభ్యులు నరసింహ, నారగూడెం మల్లారెడ్డి, రామేశ్వరరావు, శేఖర్ రెడ్డి, కొమురయ్య, నల్లింగ్ రమేష్ , సాబదా విజయ్, సులిగే వెంకటేష్ తోపాటు మైలార్దేవ్పల్లి, అత్తాపూర్, రాజేందర్ నగర్ కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, సంగీత అర్చన తదితరులు పాల్గొన్నారు. – బండ్లగూడ, ఏప్రిల్ 20:

యేసుప్రభు చూపిన బాటలో నడుచుకోవాలి

బంజారాహిల్స్ రోడ్డు నంబర్12లోని షరోన్ చర్చిలో ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్

మాసబ్ ట్యాంక్ రాక్ చర్చిలో సందేశం ఇస్తున్న సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ దీవెన్ కుమార్

బంజారాహిల్స్,ఏప్రిల్ 20: ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు తిరిగి జీవించి వచ్చిన సందర్భగా జరుపుకునే ఈస్టర్ వేడుకల్లో భాగంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు.. భక్తిగీతాలతో పాటు అన్నదానాలు నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని షరోన్ చర్చిలో ఈస్టర్ వేడుకల్లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాసబ్‌ట్యాంక్ రాక్ చర్చిలో ..

జూబ్లీహిల్స్: యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన పునరుత్థాన పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మాసబ్ ట్యాంక్ రాక్ చర్చిలో ఉదయం 4 గంటలకు అరుణోదయ ఆరాధనలో భాగంగా న్యూ లైఫ్ అసోసియేట్స్ ప్రెసిడెంట్ రెవ. డాక్టర్ ఏబీ జోసెఫ్ కిశోర్ పాల్గొని క్రీస్తు పునరుత్థానం పై వర్తమానం అందించారు. ఈ వేడుకల్లో అసోసియేట్ పాస్టర్ లు రెవ. కె. సాల్మాన్ రాజు, రెవ. సీ.హెచ్. కె. భాస్కర్ రావు, వర్షిప్ పాస్టర్ రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ బ్రదర్ ఎలియా, పాస్టర్ బర్నార్డ్ పాల్గొన్నారు. క్వాయర్, సంగీత బృందాలు స్తుతి ఆరాధన గీతాలతో అలరించారు.

హైదర్‌గూడలోని అగాపే గాస్పెల్ చర్చిలో..

హైదర్‌గూడలోని చర్చిలో..

మైలార్‌దేవ్‌పల్లి: ఏసుక్రీస్తు నేర్పిన సేవా, దయా మానవాలికి స్ఫూర్తిదాయకం అని అగాపే టెంపుల్ చర్చి పాస్టర్ సోమారం రాజ్‌కుమార్ అన్నారు. హైదర్‌గూడలోని చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నారాయణగూడలోని బాప్టిస్ట్ చర్చిలో..

హిమాయత్ నగర్ : మానవళి మనుగడకు యేసు క్రీస్తు బోధనలు ఎంతో ఉపకరి స్తాయని బాప్టిస్ట్ చర్చి పాస్టర్ డేవిడ్ ప్రశాంత్ అన్నారు. ఆది వారం నారాయణ గూడలోని బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి.

నేడు తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ

ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్‌కుమార్

సికింద్రాబాద్, ఏప్రిల్ 20: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహించే ప్లీనరీకి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సీతా ఫల్ మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బేగంపేట్, ఏప్రిల్ 20: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జీరా క్లబ్ అధ్యక్షుడు గౌరీ శంకర్ తెలిపారు. కిమ్స్ –సన్‌షైన్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 300 మందికి ఉచితంగా బీపీ, షుగర్, కంటి వైద్యంతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. జీరా క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీరా క్లబ్ సభ్యులు శంకర్, ప్రమోద్‌రెడ్డి, శ్రీధర్‌రావు, మురళీధర్ సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కళాకారులను అభినందిస్తున్న వినయ్‌కుమార్, సూర్యప్రకాష్

గాంధీనగర్ లోని అశోక్ నగర్ కల్చరల్–వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'నెల నెలా కళా వెన్నెల' సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆపాత మధురాలు–సంగీత విభావరి, కూచిపూడి నృత్య ప్రదర్శన, కథక్ నృత్యం, ఆడేనే శివుడి తాండవం, పేరిణి నృత్యం లాంటి అనేక సంకృతిక కార్యక్రమాలను కళాకారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాకారులను బీజేపీ నాయకుడు ఎ.వినయ్‌కుమార్ అభినందించారు. సర్టిఫికెట్లను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాష్, ఉపాధ్యక్షుడు డా.అంజిబాబు, వై ఆర్.రెడ్డి, పద్మావతి, శివనాయుడు, నాగలక్ష్మి, సూర్యనారాయణ, ఎంవీవీ సూర్యనారాయణ, ఉమ, రామలక్ష్మి, హ్యన్మంత్‌రావు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఏప్రిల్ 20:

అలరించిన విద్యార్థుల భరతనాట్య ప్రదర్శన

అభ్యుదయ ఫెస్టివల్ సుబ్బలక్ష్మీ నృత్యశాల ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్‌లో కళాక్షేత్ర పూర్వ వి ద్యార్థిని సుబ్బలక్ష్మి నాయత్వంలో నృత్య కళా ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థినులు చేసి న భరత నాట్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించి సభికులను మంత్రముగ్దులను చేశారు. – బేగంపేట్, ఏప్రిల్ 20:

నృత్యాలు ప్రదర్శించిన విద్యార్థులు